
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం
27 ఫిబ్రవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు



# భక్తులతో పోటెత్తిన త్రికూటాద్రి

- కోటప్పకొండలో హరహర.. మహాదేవ నామ స్మరణం
- క్వారీ ఆలయానికి తరలివచ్చిన భక్తులు
- దేదీప్యమానంగా వెలుగొందిన అమరావతి
- శైవ క్షేత్రాల్లో శివరాత్రి శోభ
- భక్తులతో కిటకిటలాడిన శైవక్షేత్రాలు



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

హరహర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులనామస్మరణలతో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా. శైవ క్షేత్రాలు మార్మోగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు శివాలయాలు బుధవారం తెల్లవారుజామునుంచే భక్తులతో కిటకిటలాడి పోయాయి. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట వద్ద కోటప్పకొండ, గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ బాల కోటేశ్వర స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి. కోటప్ప కొండ లో త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుండి భక్తజనం విశేషంగా తరలివచ్చారు. బుధవారం తెల్లవారుజాము నుండి కోటప్పకొండకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కిక్కిరిసిపోయింది. అర్చకులు పెద్ద ఎత్తున స్వామివారికి విశేష పూజలు చేశారు. క్రింది నుంచి కోటప్పకొండ పైకి వెళ్ళడానికి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వేలాది వాహనాలు కొండకు దిక్కుని నిలిచిపోయి. కావూరు, పురుషోత్తపట్నం, నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల నుంచి రంగురంగుల విద్యుత్ ప్రభలు కోటప్పకొండకు తరలివచ్చాయి. ఈ ప్రభలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారికి మొక్కుబడులు ఉన్నవారు చిన్న చిన్న ప్రభలను. రూపుదిద్దుకొని వాటిని కొండపైకి తరలించి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, దేవదాస్ శాఖ ఏసీ చంద్రశేఖర్ ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు ఏర్పాటు చేశారు. కోటప్పకొండకు తరవస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఎప్పటికప్పుడు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున పోలీస్

మిగతా 3వ పేజీలో

## ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు సర్వం సిద్ధం

- పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ అందజేత
- మెటీరియల్ పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
- 95% ఓటర్లకు స్లిప్పుల పంపిణీ
- నేడు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నిక

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓటింగ్‌కు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధం చేసినట్టు రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. బుధవారం ఏసీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పోలింగ్ అధికారులకు పంపిణీని రిటర్నింగ్ అధికారి ,జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవతేజ నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న కౌంటర్లను పరిశీలించారు. మెటీరియల్ తీసుకున్న పోలింగ్ సిబ్బంది వద్ద ఉన్న బ్యాలెట్ పేపర్, ఇతర పోలింగ్ మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓటింగ్ కు పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో బుధవారం ఉదయం

మిగతా 3వ పేజీలో






## హర హర శంభో శంకర

**హర నామ స్మరణతో మారుమోగిన శివాలయం**
**మహాశివరాత్రి పర్వదినము భక్తులతో కిటకిటలాడిన శివాలయం**

**పెదకాకాని మేజర్ న్యూస్ :** హర నామ స్మరణతో మారు మోగిన శివాలయం. మహాశివరాత్రి పర్వదినమున భక్తులతో కిటకిటలాడినది. బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక అలంకారంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు దివ్య దర్శనంలో భక్తులను అనుగ్రహించినారు. తెల్లవారుజాము గం.3 నుండి భక్తులకు దర్శనము చేసుకున్నారు.శివరాత్రి పర్వదినమున రాత్రి 11 లకు లింగోద్భవకాలమున స్వామి వారికి ఏకాథ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని 12 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి కళ్యాణము అత్యం వైభోపేతముగా జరుగునని ఆలయ పునః నిర్మాణ దాతలు శ్రీ కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లు చే కళ్యాణ వ్యాఖానము చేయబడునని ఉప కమీషనరు గోగినేని లీలాకుమారు

మిగతా 3వ పేజీలో

## కోటప్పకొండ వద్ద భక్తులకి వాటర్ బాటిల్స్ అందజేసిన మన్నవ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి సందర్భంగా కోటప్పకొండ విచేస్తున్న లక్షలాది మంది భక్తులకు ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నరసరావుపేట పరిశీలకుడు మన్నవ మోహన కృష్ణ బుధవారం భక్తులకు పెద్ద ఎత్తున వాటర్ బాటిల్స్ అందజేశారు. కోటప్పకొండ ఆ పరమశివుని దర్శించుకోవటానికి వస్తున్న భక్తులకి నా వంతుగా వాటర్ బాటిల్స్ అందించటం చాలా సంతోషంగా ఉందని మన్నవ మోహన కృష్ణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలుగు రాష్ట్ర ప్రజలు సుఖ సౌఖ్యాలతో ఉండాలని శివుని కోరి, రాష్ట్ర ప్రజలకి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## దైద అమరలింగేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే యరపతినేని పూజలు



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురజాల మండలం దైద శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవాలయంలో గురజాల ఎమ్మెల్యే యరపతి శ్రీనివాసరావు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తో యువ నాయకులు యరపతినేని నిఖిల్ , పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ మహాశివరాత్రి సందర్భంగా దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బందికి, పార్టీ కార్యకర్తలు మరియు వాలంటీర్లు చూసుకోవాలని పలు సూచనలు చేయడం జరిగింది.

## అనధికారంగా పోలింగ్ కేంద్రాల వద్ద టెంట్లు వేసి ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోండి

**రాష్ట్ర ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు**

**కృష్ణ-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావు ఎన్నికల ఏజెంట్ రమేష్ బాబు**




గుంటూరు మేజర్ న్యూస్ : కొంతమంది వ్యక్తులు ఓటరు సహాయ కేంద్రాల పేరుతో నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల దగ్గర భారీ టెంట్లు ఏర్పాటు చేసినట్లు మేము గమనించాము. వారు ల్యాప్‌టాప్‌లతో టెంట్లలో కూర్చుని, పోటీ చేస్తున్న అభ్యర్థి అలపాటి రాజేంద్ర ప్రసాద్ పేరు, ఫోటో బ్యాలెట్ వివరాలను కూడా ప్రదర్శిస్తున్నారు. పోలింగ్ ముగిసే ముందు 48 గంటల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి అనుకూలంగా ఎన్నికల ప్రచారం చేయడానికి మాత్రమే వారు ఈ రకమైన సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం ఈ రకమైన ప్రచారం అనుమతించబడదు. ఓటరు సహాయ కేంద్రాల పేరుతో పోలింగ్ కేంద్రాల దగ్గర భారీ టెంట్లు ఏర్పాటు చేయడానికి ఏ అభ్యర్థికి అనుమతి లేదు. పోలింగ్ రోజున ఓటర్లను ప్రభావితం చేయడానికి కొంతమంది అభ్యర్థులు పోలింగ్ కేంద్రాల సమీపంలో భారీ టెంట్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. కాబట్టి, న్యాయం కోసం పైన పేర్కొన్న సహాయ కేంద్రాలను తొలగించడానికి మరియు పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల సమీపంలో భారీ టెంట్లను ఏర్పాటు చేయకుండా ఉండటానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ ప్రభల వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల





**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా చేబ్రోలు మండలంలోని గొడవర్రు, గుండవరం, నారాకోడూరు, సుద్దపల్లి, చేబ్రోలు, వడ్లమూడి, శలపాడు గ్రామాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ధూళిపాళ్ల వెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చందు శ్రీరాములు , చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరంలో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణ వేడుకలు బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించిన ఆర్యవైశ్యులు అనంతరం దంపతుల సమేతంగా పీఠం మీద కూర్చొని స్వామి వారికి తలంబ్రాలు పోశారు ఈ కళ్యాణ వేడుకలకు ఆలయ పూజారి తంగెళ్లపల్లి బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాచవరం ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు చిటిప్రోలు నరసింహారావు ఊటుకూరు సత్యనారాయణ కట్టమూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు అనంతరం భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేశారు దేవాలయంలో రాత్రికి భజన కార్యక్రమాలతో పాటు స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

# మద్యం ధరలు పెంచేశారు..!

**గుడ్లప్పగించి చూస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు**
**గుంటూరులో జోరుగా భారీ ధరకు మద్యం అమ్మకాలు**
**ముడుపులు గుంజిన ఎక్సైజ్ శాఖ అధికారులు**
**రూ.200 మద్యం రూ.400 లకు విక్రయం.?**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




గుంటూరు నగరంలో నిబంధనలకు విరుద్ధంగా బుధవారం పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు సాగాయి. రూ. 200 విలువచేసే మద్యం బాటిల్.ను మహాశివరాత్రి శివరాత్రి రోజు రూ. 200 నుంచి రూ. 400 కు వెక్కిరించినట్లు తెలుస్తోంది. నగరంలో ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లోనే ఈ మందు విక్రయాలు జోరుగా సాగాయి. బ్రాందీ షాపులు, బార్లలో విచ్చలవిడిగా అధిక ధరకు మద్యం అమ్ముతున్నా ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. నగరంలో ఉన్న అన్ని మద్యల షాపులు ఏరియాలు పంచుకొని మరి బెల్టు షాపులు ఓపెన్ చేసి అధిక ధరకు వెక్కిరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బ్రాందీ షాపులు, బార్ల నుండి భారీగా ముడుపులు పుచ్చుకొని చూసి చూడనట్లు వదిలేయడంతో షాపు యాజమానులు, బార్ల నిర్వాహకులు వాళ్ళ ఇష్టారాజ్యంగా మహాశివరాత్రి ధరలు పెంచి మేసుకుని సొమ్ము చేసుకున్నారు. ఒకపక్క బిల్ట్ షాపులు తీస్తే తాట తీస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కేవలం పత్రికలకి పరిమితమయ్యాయి. కొంతమంది అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కూడా మద్యం వ్యాపారం గుంటూరులో జోరుగా సాగుతోంది. ఈ పరిస్థితి ప్రభుత్వ ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగించేలా ఉంది. బ్రాందీ షాపుల నిర్వాహకులు పలువురికి అధికార పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది . గుంటూరు ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసి ఎక్కువ ధరకు మద్యం అమ్ముతున్నారన్న ఏమాత్రం పట్టించుకోవడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఒక్క మహాశివరాత్రి రోజున ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు మించి మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయం ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలిసిన మిన్నకుండి పోవటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు

## సార్వత్రిక పెన్షన్ స్కీమ్.. కేంద్రం కసరత్తు..!

**గుంటూరు, మేజర్ న్యూస్ :** దేశంలోని పౌరుల కోసం కేంద్రం కొత్త పింఛను పథకం ఒకటి తీసుకురానుంది. 60ఏళ్లు పైబడిన వారందరికీ పెన్షన్ అందించే ఉద్దేశంతో సార్వత్రిక పెన్షన్ స్కీమ్‌పై కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి సామాజిక భద్రత పథకానికీ నోచుకోని నిర్మాణరంగ కార్మికులు, గిగ్ వర్కర్లు వంటి వారికి ప్రయోజనం కల్పించే ఉద్దేశంతో ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు కార్మిక శాఖ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. పదవీ విరమణ అనంతరం పింఛను అందించేందుకు ఉద్యోగులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఉంది. ఏదైనా కంపెనీలో వ్యక్తి పనిచేస్తున్నప్పుడు.. అతడి వేతనం నుంచి 12 శాతం చొప్పున అతడి ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. పనిచేస్తున్న సంస్థ సైతం అంతే మొత్తంలో జమ చేస్తుంది. ఇక్కడ ప్రభుత్వం ఎలాంటి జమ చేయడం లేదు. దీంతో పాటు సంఘటిత రంగంలో పనిచేసే వారి కోసం అటల్ పెన్షన్ యోజన, వీధి వ్యాపారుల కోసం ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌దాన్ యోజన, రైతుల కోసం ప్రధానమంత్రి కిసాన్ మాన్‌దాన్ యోజన వంటి పథకాలు ఉన్నాయి. వీటికి కొంత మొత్తం పౌరులు చెల్లిస్తుండగా.. ఇంకొంత మొత్తం ప్రభుత్వం చెల్లిస్తోంది.

## అద్భుత నాట్య ప్రావీణ్యం కనబరిచిన చిన్నారి



**గుంటూరు, మేజర్ వ్యూస్ :** పాత గుంటూరులోని శ్రీ గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. సిహెచ్. సాయి సిద్దికేశ అనే చిన్నారి అద్భుతమైన నాట్య ప్రావీణ్యాన్ని కనబరిచింది. ఈ నాట్యాన్ని గుర్తించి ఆ చిన్నారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు పక్కాగా నిర్వహించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా కొనసాగించేందుకు ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహకారం అందిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యత పర్యవేక్షణ చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు నియమించిన మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వి. కరుణ , రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి , జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఓటర్లలో మరింతగా కాన్ఫిడెన్స్ ను పెంచేందుకే ఎన్నికల సంఘం ప్రతి పోలింగ్ కేంద్రంలోను అబ్జర్వర్ తరుపున మైక్రో అబ్జర్వర్లను నియమించటం జరిగిందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ అధికారులు పోలింగ్ డే ముందు రోజు డిస్టిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవటం, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ, తిరిగి పోలింగ్ మెటీరియల్ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే వరకు అన్ని ప్రక్రియలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ డే కి ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ అధికారులు తీసుకున్న మెటీరియల్ ను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ప్రిసైడింగ్ అధికారులు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సహకారం అందించాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం బ్యాలెట్ బాక్స్ లు పోలింగ్ కు సిద్ధం చేయటం, అభ్యర్ధుల ఏజెంట్లకు గుర్తింపు కార్డుల జారీ, నిర్దేశించిన సమయానికి ఉదయం 8.00 గంటలకు పోలింగ్ ను ప్రిసైడింగ్ అధికారులు ప్రారంభించేలా చర్యలు



**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

తీసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలోను పోలింగ్ అధికారులు నిర్దేశించిన విదులు సక్రమంగా నిర్వర్తించేలా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లు సక్రమంగా సీల్డ్ వేయటం, ప్రిసైడింగ్ అధికారులు నిర్దేశించిన ఫారాలు సక్రమంగా పూర్తి చేసే ప్రక్రియలోను సహకారం అందించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను పోలింగ్ కేంద్రాల నుంచి పూర్తి రక్షణతో రిసెప్షన్ కేంద్రాలకు తరలించి, అప్పగించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పర్యవేక్షించాల్సిన అంశాలను పూర్తి స్థాయిలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. బ్యాలెట్ బాక్స్ ను పోలింగ్ కు సిద్ధం చేయుట, సీల్డ్ చేసే ప్రక్రియ పైన హ్యాండ్స్ ఆన్ శిక్షణను అందించారు. సమావేశంలో మైక్రో అబ్జర్వర్లుగా నియమించిన బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా నేడు క్యాజువల్ లీవ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గము శాసనమండలి ఎన్నికలకు ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం పోలింగ్ గురువారం. (నేడు) ఉదయం గం. 8.00 ని.ల నుండి సాయంత్రం గం. 4.00 ని.ల వరకు పోలింగ్ జరుగు తుంది. శాసనమండలి ఎన్నికల్లో ఓటర్లైన ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగస్తులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం అవకాశం కల్పించాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి తెలిపారు. శ్రీయుత ముఖ్య ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటరు తన ఓటును వినియోగించుకొనుటను నిరోధించకుండా వుండేందుకు, సదరు పోలింగ్ రోజు అనగా తేది. 27.02.2025 (గురువారం)న అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేయుచున్న ఉద్యోగస్తులలో అర్హత కల్గిన ఓటర్లు వున్నచో వారు ప్రత్యేక సాధారణ సెలవు ను వినియోగించుకొనుటకు అనుమతించాలన్నారు. అలాగే అన్ని ప్రైవేట్ రంగంలోని వ్యాపార, వాణిజ్య , పారిశ్రామిక సంస్థలతో సహా ఉద్యోగస్తులలో ఎవరైనా అర్హత కల్గిన ఓటర్లు వున్నచో వారు సదరు పోలింగ్ రోజు అనగా తేది. 27.02.2025 న వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు వారి విధులకు ఆలస్యపు అనుమతిని (లేదా) షిఫ్ట్ ల సర్దుబాటు (లేదా) కొద్దిపాటి గైర్హాజరు అగుటను అనుమతించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు సర్వం సిద్ధం





(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పరిధిలో శాసనమండలి ఎన్నికలకు 483 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, గుంటూరు జిల్లాకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు ఏసీ కళాశాలలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందని, ఇతర జిల్లాల్లో అక్కడే ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ విధులు కేటాయించిన పిఓలు, ఏపీవోలు, ఓపివోలు, మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో రిపోర్ట్ చేసి బ్యాలెట్ బాక్సులు ,బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ మెటీరియల్ తీసుకొని వెరిఫై చేసుకొని పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి వెళుతున్నారని తెలిపారు. శాసన మండలి ఎన్నికలకు పోలింగ్ గురువారం ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 వరకు జరుగుతుందన్నారు. ఓటర్లకు ఇప్పటికే 95% ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఓటర్లు ఓటు స్లిప్ తో పాటు ఎన్నికల సంఘం నిర్దేశించిన 10 గుర్తింపు కార్డులను ఏదో ఒకటి తీసుకొని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గుర్తింపు కార్డు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవడం కుదరదు అన్నారు . పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్ లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరన్నారు. కేవలం ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు మాత్రమే సమాచారం అందించడానికి సెల్ ఫోన్లు వినియోగించడానికి అనుమతి ఉందన్నారు. శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటానికి వీలుగా కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, పరిశ్రమలలో, వ్యాపార సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు యాజమాన్యాలు ప్రత్యేక క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు స్థానిక సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేలా యాజమాన్యాలు క్యాజువల్ లీవులు, ఆలస్యపు అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి డ్రై డే గా ప్రకటించి మద్యం షాపులను ముగించడం జరిగిందని, పోలింగ్ ముగిసిన తర్వాత మాత్రమే మద్యం షాపులు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసినందున రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే కార్యక్రమాలను, బెదిరించటం వంటి చర్యలు చేయరాదన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ప్రచారాలు చేయరాదని ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనాలకు పాల్పడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్స లకు హాని కలిగించే చర్యలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు పోలింగ్ సిబ్బందితోపాటు ఇతర కార్యక్రమాల కోసం దాదాపు 2500 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ఓటర్లు సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, గుంటూరు రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, మునిసిపల్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## హర హర శంభో శంకర

(మొదటి పేజీ తరువాయి)





తెలిపారు. శివరాత్రి పర్వదినమున శ్రీ మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొన్న వారిలో స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమర్, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కుమార్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిక్ గుణరంజన్, జస్టిక్ హరిహరనాథ్‌శర్మ వేరు వేరుగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు వేదఆశ్వీర వచనం చేయగా ఆలయ అధికారులు, స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి చిత్రపటము, ప్రసాదము అందజేసినారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితర ప్రముఖులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగముగా సా. గం. 6.30 నుండి కాలశ్రీ డాన్స్ అకాడమీ, పెదకాకాని వారిచే కూచిపూడి నృత్యము, గం. 7 ల నుండి శ్రీ అభినయ కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ, గుంటూరు వారిచే కూచిపూడి నృత్యము మొదల్కెన సాంస్కతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా దేవాలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమర్ స్వయముగా పర్యవేక్షించినారు. శానిటేషన్ తదితర సౌకర్యాలపై ఆలయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించినారు. క్యూల్కెనులు తర్వితగతిన నడిపి భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము చేయించినారు. శ్రీ స్వామి వారి దర్శనార్థము విచ్చేయు వృద్దులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్తలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును భక్తులు వినియోగించుకున్నారని తెలిపారు. పెదకాకాని పోలీసు శాఖ వారు ఆలయ ప్రాంగణములో ప్రత్యేక విధులు నిర్వర్తించినారు. వైద్యశాఖ వారు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఆలయ ప్రాంగణములో ఏర్పాటు చేసినారు. ఇతర శాఖల అధికారులు శివరాత్రి పర్వదినము భక్తులకు ఏ విధమ్కెన అసౌకర్యము కలుగకుండా వారి శాఖల నుండి సహాయ సహాకారములు అందించినారు. ఆలయమునకు విచ్చేసిన భక్తులకు దాతలు ఉచిత ప్రసాదములు అందజేసినారు. దేవస్థానము దాతల సహాకారముతో అన్నప్రసాద వితరణ చేసినారు.

## భక్తులతో పోటెత్తిన త్రికూటాద్రి

(మొదటి పేజీ తరువాయి)

బందోబస్తు నిర్వహించారు.

**భక్తులతో కిట కిట లాడిన క్వారీ**

చేబ్రోలు మండలం వడ్లమూడి వద్ద వేంచేసి ఉన్న శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని . దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు పెద్ద ఎత్తున, ఏర్పాట్లు చేశారు, బుధవారం ఉదయం నుంచి భక్తులతో క్వారీ కిక్కిరిసిపోయింది. గత రెండు రోజుల నుంచి భక్తులతో క్వారీలోని శ్రీ బాల కోటేశ్వర స్వామ వద్ద రద్దీ నెలకొంది. ఆలయ ఈవో పోతుల రామకోటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఆలయం వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన బారికెట్ ఏర్పాటు చేసి భక్తులను స్వామివారి దర్శనం కోసం అనుమతించారు. పెద్ద ఎత్తున ఆలయం వద్ద మహిళలు చేరుకుని మంగళ,బుధవారాల్లో పొంగళ్ళు పొంగించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు సంఘము జాగర్లమూడి, గుంటూరు నగరంలో పలు శివాలయాలు భక్తులతో, శివనామస్మరణతో మార్మోగిపోయాయి. పెదకాకాని శివాలయం వద్ద కూడా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. భక్తులు మునిపెన్నడూ లేనివిధంగా పెద్ద ఎత్తున ఆలయ మద్దకు తరలివచ్చారు. ఉదయం నుంచే పెద్దకాకాని శివాలయం పెద్ద ఎత్తున భక్తులతో పోటెత్తిపోయింది. అమరావతి అమరలింగేశ్వర స్వామి ఆలయం కూడా భక్తులు రాకతో కిటకిటలాడిపోయింది. పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆలయం వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు చేసి మహాశివరాత్రి పర్వ దినోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**మహాశివరాత్రి సందర్భంగా కళకళలాడిన గుంటూరు శివాలయాలు**

నగరంలోని పలు శైవక్షేత్రాలతో మహాశివరాత్రి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే స్వామి మూలవిరాట్‌కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన అలంకరణ జరిగాయి. రాత్రి ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవమూర్తికి అంగరంగవైభవంగా కళ్యాణం నిర్వహించారు. అర్ధరాత్రి లింగోద్భవకాలంలో స్వామికి విశేష అభిషేకాలు అర్చనలు జరిగాయి. పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే భక్తులు ఉపవాస దీక్షతో స్వామి దర్శనానికి బారులు తీరారు. స్వామిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి నామస్మరణతో తెల్లవార్లు జాగారం చేశారు. నగరంలోని మారుతీనగర్ మారుతీ దేవాలయంలోని శివాలయం, బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ధార్మిక ప్రాంగణంలో, సంపత్‌నగర్, ఆర్. అగ్రహారం, బ్రాడీపేట, అరండల్‌పేట, పాతగుంటూరు, మల్లికార్జునపేట తదితర ఏరియాలలోని శివాలయాల్లో మహాశివరాత్రి మహొత్సవం ఘనంగా నిర్వహించారు.

# పండుగరోజు, పెను విషాదం

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్, ఇద్దరు మైనర్లు దుర్మరణం
- తప్పు ఎవరిది... తల్లిదండ్రులదా? పిల్లలదా ?
- అతివేగంతో, నిబంధనలకు విరుద్ధంగా వరిగడ్డితో ట్రాక్టర్ నడిపిన డ్రైవర్దా ?

**మైనార్టీ తీరకుండా వాహనాలు నడిపితే చట్టప్రకారం నేరమని, దానికి తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని తెలిసి కూడా పిల్లలకు వాహనాలు ఇస్తున్నారు కొందరు తల్లిదండ్రులు. తప్పు, ఒప్పులు పక్కన పెడితే భారీ మూల్యం చెల్లించుకున్నారు తల్లి దండ్రులు. అంతకుముందే చూసిన కొడుకుల్ని, విగాతజీవులుగా చూసి గుండెలు పగిలేలా రోదిస్తున్న ఆ తల్లి దండ్రుల బాధకు కారకులెవరు.**





సత్తెనపల్లి మేజర్ న్యూస్: పట్టణంలోని సాయి కృష్ణ థియేటర్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం చెందారు. మృతులు వడ్డవల్లికి చెందిన తోట సంతోష్ కుమార్ ( 16) కూరపాటి లిఖిత్ (11) అక్కడికక్కడే మృతి చెందారు. శివరాత్రి సందర్భంగా పాఠశాలకు సెలవు కావడంతో అచ్చంపేట రోడ్ లో నిర్మల నగర్ లో ఉంటున్న నాయనమ్మ దగ్గరికి వెళ్తుండగా మార్గ మధ్యలో ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. సంతోష్ కుమార్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న భాష్యం ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతుండగా, లిఖిత్ లిటిల్ ఏంజెల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. మృతదేహాలని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాతీరు చూసే వారికి సైతం కంటతడి పెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికైనా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న మైనర్లపై చర్యలు తీసుకోవడంతో కొంతవరకైనా ప్రమాదాలు అరికట్టవచ్చు అంటున్నారు స్థానికులు. నిన్న మండలంలోని కట్ట మూరులో ఆటో బోల్తా పడిన ఘటన మరువక ముందే ఇది జరగటంతో భయాందోళనకు గురవుతున్నారు ప్రజలు. ఇప్పటికైనా పోలీసులు పరిమితికి మించి మనుషులను తీసుకెళ్తున్న ఆటోలు, అతివేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకొవటం వలన కొత్త వరకైనా ప్రమాదాలను నిర్మూలించవచ్చు అంటున్నారు స్థానికులు.





# నేడు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌కి సెలవు

- గుంటూరు డీఈవో సి.వి రేణుక

**గుంటూరు, మేజర్ న్యూస్:**

గుంటూరు - కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 27వ తేదీన గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు అన్నింటికీ సెలవు ప్రకటి స్తున్నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి రేణుక తెలిపారు. ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలల యాజ మాన్యాలకు తెలియజేయాలని ఆదేశిం చారు. నిబంధనలు ఉల్లంఘించిన పాఠశా లలు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బడి పిల్లలకు వెలుగుల నింపే

# జ్ఞాన జ్యోతి శిక్షణాలయం



ఈపూరు మేజర్ న్యూస్:- రానున్న రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రాలరె బడి పిల్లలకు వెలుగుల నింపే జ్ఞాన శిక్షణాలయాలుగా మార్చేందుకు ముందడగు పడిందని ఎంఈఓ రామతులసి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అంగన్వాడీ టీచర్స్‌కి జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమమును నిర్వహిం చారు. ఈ శిక్షణ కార్యక్రమము స్కూల్ ఎడ్యుకేషన్, మహిళ శిశు సంక్షేమ శాఖ రెండు డిపార్ట్మెంట్లు కలసి ఫిబ్రవరి18నుండి25వరకు ఈ శిక్షణ ను నిర్వహించారు. ఈ శిక్షణ వలన సమగ్ర విద్య ను 3-6సంవత్సరాల పిల్లలకు ఏవిధముగా అందిచాలి, వాటిలో 6 రకాల అభివృద్ధులు అనగా శారీరక అభివృద్ధి,భాషాభివృద్ధి, మేధాభివృద్ధి, సాంగిక, సామాజికాభివృద్ధి, భావోద్వేగాభివృద్ధి మొదలగు అభివృద్ధి కార్యక్రమములు ఎల నిర్వహించాలనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. 2026 నాటికి మంచి విధ్యార్థులు స్కూలుకి పంపిచుట శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం ఈ శిక్షణ 3 సంవత్సరములు, సంవత్సరానికి 40 రోజులు 12 రోజులు ఆన్లైన్లోనూ, 28 రోజులు ఆఫలయంలోను ఇవ్వడం జరుగుతుంది. 6 రోజుల శిక్షణ ను మొదటి విడతగా నిర్వహించుట జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కె. చిన్నమ్మయి, కె. రాజ్యలక్ష్మి ఎస్ జి టి కోమలి, వి.ఐ ఖాశిం సైదులు పాల్గొన్నారు.

## భోళా లింగేశ్వర స్వామి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులోని బట్టీల వద్దనున్న శ్రీ బోళా లింగేశ్వర స్వామివారి దేవస్థానం నందు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే యరపతినేనికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే స్వామివా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయ కులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు, భక్తులు పాల్గొన్నారు.




# ప్రజలందరు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : కన్నా

సత్తెనపల్లి మేజర్ న్యూస్:

ప్రజలందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మహాశివ రాత్రి పర్వదిన సందర్భంగా అచ్చంపేట రోడ్డులో శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయం సన్నిధిలో పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి, అ మహాదేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండా లని ఆకాంక్షిచారు. అనంతరం అన్నదాన సంతర్పణ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# సీపీఐ వెంకయ్యకి ఘన నివాళి



ఈపూరు మేజర్ న్యూస్ : పేదప్రజల కోసం నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసిన ఉద్యమ కెరటం, పులుపుల వెంకట శివయ్య శిష్యుడు సీపీఐ  సీనియర్ నాయకులు చాపల వెంకయ్య (90) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు.బుధవారం సిపిఐ మండల నాయకులు ఊట్ల రామారావు ఆధ్వర్యంలో ఆయన భౌతిక కాయంపై చిలకాబత్తిన సత్యానందం, ఆలేటి సైదులు, కొప్పెర పరమేష్ సిపిఐ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పార్టీ జెండా కప్పి పూలమాలలువేసిఘనంగానివాళులర్పించారు.మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటని, వినుకొండ ప్రాంత ప్రజల పక్షాన పార్టీ ఆవిర్భావం నుండి చాపల వెంకయ్య తను నమ్మిన సిద్ధాంతం కోసం దీక్ష, పట్టుదలతోనిలబడ్డారని,రాజకీయాల్లో అనేక మార్పులు వచ్చినా, ఇబ్బందులు తలెత్తినా ఎర్రజెండా పక్కన నిలబడిన నాయకులు వెంకయ్య అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ తుదిశ్వాస వరకు ప్రజల మధ్యనే జీవించారని, వెంకయ్య నమ్మిన సిద్ధాంతాల కోసం కడవరకు పోరాడిన గొప్ప నాయకుడన్నారు.ప్రజా ఉద్యమాన్ని కాపాడటమే ఆయనకు ఇచ్చే నివాళి అని ఊట్ల రామారావు అన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ కె మేఘమాల ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మేఘమాల మాట్లాడుతూ సుమారు 250 మందికి పరీక్షలు నిర్వహించి, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, షుగరు, దగ్గు, కీళ్లవాతం కి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టరు కే మేఘమాల, పట్టణ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు,సిబ్బంది దూదేకుల బాబు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం

**- మంగళగిరి ప్రజలకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలి**

**- ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష**

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

మంగళగిరి చినకాకాని వద్ద ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రిని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఆసుపత్రి భవన నమూనాపై అధికారులతో బుధవారం మంత్రి సమీక్షించారు.  పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భవన నమూనాను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి అని, అత్యాధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దాలన్నారు. వంద పడకల విభాగంలో దేశానికి రోల్‌మోడల్‌గా ఆసుపత్రి నిలవాలని, ప్రశాంత వాతావరణంలో వైద్యులు పనిచేసేలా ఉండాలన్నారు. రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేలా ఆసుపత్రిని తీర్చిదిద్దాలని, ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు.



డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్ కోణంలో జోన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. పేరెన్నికగన్న ఆసుపత్రుల భవన నమూనాలను పరిశీలించి అందకనుగుణంగా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. అన్ని రకాల ఆధునిక వసతులతో ఉండేలా ఆసుపత్రి నిర్మాణం ఉండాలన్నారు. పార్కింగ్, మార్చురీ, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నమూనాను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సీఈ జి.సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి.చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్కిటెక్చర్ శ్రీమతి నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్. హనుమంతరావు నాయక్, ఏఈ జి.గోపీచంద్, ఏఈ కె.శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ.శ్యామ్ కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి.అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కర్పూరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మహా ప్రసాదం, జ్యూస్ పంపిణీ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని మొర్జంపాడు లోని బుగ్గ మల్లయ్య సన్నిధానానికి వివిధ జిల్లాల నుండే కాకుండా పొరుగున ఉన్న తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా వస్తున్న భక్తులు కు సౌకర్యార్థం కర్పూరపు ఫౌండేషన్ అధ్యక్షుడు కర్పూరపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, దేవస్థాన ధర్మకర్తలు మందాది హరినాథ్ బాబు, శ్రీరామ్ మూర్తి, వుడతా శ్రీనివాసరావులు ముఖ్య అతిథిగా హాజరై స్టాల్స్‌ను ప్రారంభించడం జరిగింది.

ఈ స్టాల్స్‌లో చక్కెర పొంగలి, పులిహెూర, గుగ్గిళ్ళుతో పాటు ద్రాక్ష, మ్యాంగో, ఆరంజ్ జ్యూస్‌లను అందచే యడం జరిగింది. ఈ సందర్భంగా కర్పూరపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పండగను పురస్కరించుకొని వివిధ



ప్రాంతాల నుంచి బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దర్శనం కోసం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నానని. ఈ కార్యక్రమానికి సహకరించిన పెద్దలు,స్నేహితులు, బంధువులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు యడవల్లి కొండలు, టి.యన్.టీ.యూ.సి పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షుడు యరగాని వెంకట్(లడ్డు), రమణ, దాసరి నాగరాజు, సనత్ కుమార్, శ్రీను, ఫౌండేషన్ వాలేంటిర్లు, దేవస్థాన కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ధర్మ చలివేంద్రం ప్రారంభం

**పిడుగురాళ్ల ,మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని కట్టెల అడితీల సెంటర్లోని ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ధర్మ చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక యువకులు ఫ్రెండ్స్ సర్కిల్ గా ఏర్పడి స్థానికుల సహాయ సహకారాలతో గత పది సంవత్సరాలుగా ధర్మ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం రోజు నుండి ఎండా కాలం పూర్తి అయ్యేదాకా ధర్మ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే శ్రీరామనవమి సందర్భంగా, శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా పులిహెూర, మజ్జిగ కూడా పంపిణీ చేస్తారు.

వీరు చేస్తున్న కృషికి పట్టణ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఫ్రెండ్ సర్కిల్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# మంత్రి లోకేష్‌కు చేనేత వస్త్రం బహూకరణ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

మంగళగిరికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమాని జంజనం మల్లేశ్వరరావు, ఆయన కుమారుడు కార్తికేయ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌ను బుధ వారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా వారు మంత్రి లోకేష్‌కు ఆయన కుటుంబ సభ్యుల చిత్రాలతో నేసిన చేనేత వస్త్రాన్ని బహూకరించారు. మా కుటుంబ సభ్యుల చిత్రాలతో జంజనం మల్లేశ్వరరావు, ఆయన తనయుడు కార్తికేయ నేసిన చేనేత వస్త్రాన్ని బహుకరించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, మంగళగిరి నియోజక



వర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వారు ఆసక్తి చూపడం అభినందనీయని మంత్రి లోకేష్ కొనియాడారు. వారికి పూర్తి సహాయ, సహకారాలు అందించడానికి మా టీమ్ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు.



## జైనబ్ ఖాన్‌ను అభినందించిన మంత్రి నారా లోకేష్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

పెయింటింగ్ లో భిన్నమైన శైలితో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన మంగళగిరికి చెందిన పఠాన్ జైనబ్ ఖాన్, ఆమె కుటుంబ సభ్యులు బుధవారం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏడు గంటలపాటు శ్రమించి, 318 విస్తరాకులను ఒకటిగా చేసి 10ఐ12 సైజులో సర్దార్ భగత్ సింగ్ చిత్రాన్ని ఆవిష్కరించి జైనబ్ ఖాన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించడం అభినందనీయమన్నారు.

# భక్తులకు ప్రసాదాలు పంపిణీ

**మంగళగిరి,మేజర్ న్యూస్:**

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక భగీరథ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. ట్రస్ట్ తరపున గత 30 సంవత్సరాల నుంచి ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామన్నారు. శివరాత్రి తో పాటు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ముక్కోటి, కార్తీక మాసం శివ ముక్కోటి వంటి పర్వదినాల్లో కూడా ప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినాన సుమారు 20,000 మంది భక్తులకు పులిహోర, రవ్వ కేసరి, శనగ గుగ్గిళ్ళు, ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామన్నారు. దాతలు సహకారం లేకుండా తమ ట్రస్టులోని 15 మంది సభ్యుల సొంత నగదుతో ఈ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో జిడుగు వెంకట నారాయణ, మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బోగి



కోటేశ్వరరావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కగ్గా శ్రీనివాసరావు, జూట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, పంచల శివ, మారం మల్లికార్జునరావు, పెరుమాళ్ళ శివ, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న: అక్కిరెడ్డి



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని మాచర్ల పట్టణం రింగ్ రోడ్ సెంటర్ 22వ వార్డులోనీ శివాలయంలో కూటమి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి హాజరయ్యారు. ముందుగా పూజారులు యువ నాయకుడి ని సాదరంగా ఆహ్వానించి శాలువా తో సత్కరించి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆ శివుని ఆశీస్సులు ఎల్లవేళలా మీకు ఉండాలని దీవించారు. అనంతరం యువ నాయకులు అక్కిరెడ్డి నియోజకవర్గ ప్రజలకు, కూటమి సభ్యులకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు కొమర దుర్గారావు,బిజెపి మాచర్ల పట్టణ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, టిడిపి సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# జల శంకరునికి ప్రత్యేక పూజలు





**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

తాడేపల్లి కనకదుర్గమ్మ వారిధి కృష్ణా నదిలోని శ్రీ భవాని జల శంకర దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జల శంకరస్వామి వారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణా నదిలో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. దీంతో దేవాలయం ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ చైర్మన్ గుత్తికొండ శివన్నారాయణ, ప్రతినిధులు ఈడ్పుగంటి గోపాలకృష్ణ, నిమ్మగడ్డ సుబ్బారావు, కొల్లి మురళీకృష్ణ, సురపనేని సురేష్, గుత్తికొండ ప్రభాకరరావు, తమ్మిశెట్టి బసవరాజు, అన్నె వివేకానందలను మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ సత్కరించారు.

# శివాలయంలో ఘనంగా మహాశివరాత్రి పూజలు

మంగళగిరి,మేజర్ న్యూస్:

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిగాయి. భక్తులు తెల్లవారు జాము నుంచే స్వామి వారిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో దేవాలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. పలువురు భక్తులు, ధార్మిక సంస్థలు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బోగి కోటేశ్వరరావు, వాకా మంగారావు, మాజీ ధర్మకర్త కొల్లి వెంకట బాబు రావు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం ఈవో జేవీ నారాయణ పర్యవేక్షించారు.



భక్తులు మారం మల్లి కార్జున రావు అండ్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సుమారు 50 వేల రూపాయలు వ్యయంతో పులిహోర, రవ్వ కేసరి, శనగ గుగ్గిళ్ళు ప్రసాదాలు పంపిణీ చేశారు.



# ఘనంగా కోటప్పకొండ తిరునాళ్ళు

## ఏర్పాట్లు అన్ని తానై చూసుకుంటున్న ఎమ్మెల్యే డా.చదలవాడ టీమ్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

మహాశివరాత్రి కోటప్పకొండ తిరునాళ్ల సంద ర్భంగా లక్షలాదిగా త్రికోటేశ్వరస్వామిని దర్శించుకొనే ందుకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు తెల్లరుజాము నుండే నరసరావుపేట శాసన సభ్యులు డా"చదలవాడ అరవింద బాబు వైద్య క్యాంపు మంచినీటి సౌకర్యం మజ్జిగ పంపిణి బిస్కెట్ పంపిణి అన్న ప్రసాదాలు అందించడం భక్తులతో ఆప్యాయంగా పలకరిస్తూ అన్ని తానై చూసుకుంటున్నారు అదే విదంగా టీమ్ చదలవాడ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమలు చేస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు కేంద్ర మంత్రి డా. పేమ్మసాని చంద్ర శేఖర్ ప్రభుత్వ చీప్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మక్కెన మల్లి కార్జునరావు తదితరులు త్రికోటేశ్వరస్వామిని దర్శించు కున్నారు.



# ఎమ్మెల్సీ వెబ్ కాస్టింగ్ లైవ్ ప్రారంభం

**గుంటూరు, మేజర్ న్యూస్** ఉమ్మడి కృష్ణ, గుంటూరు పట్టబద్ధుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ లైవ్ టెలికాస్ట్ ను బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మానిటర్ లో పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే .ఖాజావలి. తదితరులు పాల్గొన్నారు



# శ్రీ బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో

# ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే యరపతినేని

**మాచవరం, మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాచవరం మండలం, మోర్జంపాడు గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.



ఈ మహాశివరాత్రి సందర్భంగా దర్శనార్థం వచ్చే భక్తులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తన సొంత నిధులతో 10,000 మందికి భోజన సదుపాయాలు, భక్తుల దాహార్తి తీర్చేందుకు వాటర్ బాటిల్స్ మరియు మజ్జిగ బాటిల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఖాజవలి,సీనియర్ నాయకులు గడి పూడి సై ద య్య, గడి పూడి శ్రీకాంత్,సర్పంచి ఎల్. శివ పార్వతి సాంబశివరావు, మండల బి సి సెల్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, బిసి సీనియర్ నాయకులు బడుగుల శ్రీను, మాజీ ఎం. పి. టి. సి . రాజు, నరసింహారావు, దున్న చెన్నయ్య చౌదరి, రాంబాబు, కర్పూరపు వెంకటేష్, యరగాని వెంకట్(లడ్డు), తదితరలు పాల్గొన్నారు.





## అందరి జీవితాల్లో ఆత్మశుద్ధి, లక్ష్యసిద్ధి కలగాలి

**మహా శివరాత్రి సందర్భంగా ఆలయాల్లోని ప్రత్యే పూజల్లో ఎమ్మెల్యే నసీర్**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



పరమేశ్వరుని కరుణాకటాక్షాలతో ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆత్మ శుద్ధి, లక్ష్యసిద్ధి కలగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ కోరుకున్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పలు శివాలయాల్లో స్వామి వారిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. తొలుత ఆయా ఆలయాల్లో ఎమ్మెల్యేకు పూజారులు, వేద పండితులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారికి అభిషేకాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన భక్తులు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉండి పరమేశ్వరునికి పూజలు నిర్వహిస్తారని, ఇది ఎంతో పుణ్యఫలమని పేర్కొన్నారు. మహాశివరాత్రికి శివుడిని పూజించడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల్లో ఉండే పూజారులకు గౌరవ వేతనం రూ.15 వేలకు పెంచారని, దీంతో 3,203 మంది అర్చకులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ.100 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికరు రూపొందించారని చెప్పారు. ఆలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు.

# విద్యుత్ ప్రభల వెలుగుల్లో కిటకిట లాడిన త్రికూటాద్రి





- తెల్లవారుజామునుంచే ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు
- తరలి వచ్చిన భారీ విద్యుత్ ప్రభలు
- త్రికూటాద్రికి భక్తుల తాకిడి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** కోటప్పకొండ మీదున్న త్రికోటేశ్వరస్వామి ఆలయంలో ఈ తెల్లవారుజామున 2 గంటలకు బిందెతీర్థంతో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మహాశివరాత్రి వేడుకలకు ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. కోటప్పకొండలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లుచేసిన అధికారులు..3వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇక ఇక్కడికి వచ్చే ప్రభలు హైలెట్‌గా నిలుస్తున్నాయి.

**కోటప్ప కొండకు వచ్చే ఒక్కో ప్రభకు ఎంత ఖర్చవుతోంది.**

పల్నాడు జిల్లా నరసరావుపేటలోని కోటప్పకొండ శివరాత్రి శోభ సంతరించుకుంది. కోటప్పకొండ మహాశివరాత్రి తిరునాళ్లను రాష్ట్ర పండుగగా గుర్తించడంతో మరింత ప్రాధాన్యత పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు కోటప్పకొండకు తరలివస్తున్నారు. మరోవైపు కోటప్పకొండలో మహాశివరాత్రికి ప్రభల ప్రదర్శన అత్యంత వైభవంగా జరుగుతుంది. ప్రభల బండ్లకు కావలసిన ఎడ్లపై ప్రజలు అత్యంత శ్రద్ధ చూపుతారు. ప్రభలను రంగురంగుల కాగితాలతో అందంగా అలంకరించారు. కొన్ని ప్రభలకు విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేస్తారు. ఈ ప్రభల ఊరేగింపులో మొక్కులు మొక్కుకుంటు ప్రభ ముందు నడుస్తూ కోటప్పకొండకు బయలుదేరారు. ప్రభ ముందు తప్పెట వాయిద్యాన్ని గమకాలతో సాగిస్తూ వుంటే వాయిద్యానికి తగినట్టుగా బండికి కట్టిన ఎద్దులు ఠీవిగా నడుస్తున్నాయి. గ్రామాలగుండా ప్రయాణించేటప్పుడు గ్రామస్తులు ఎదురు వచ్చి స్త్రీలు కడవలతో వార పోయగా, పురుషులు కత్తి చేత బట్టి, దండకాలు చదువుతున్నారు.

**ఒక్కో ప్రభకు ఎంత ఖర్చు అవుతుంది..?**

ప్రభ పల్నాడు సంస్కృతిలో భాగం.. కోటిన్నొక్క ప్రభ వస్తే కోటప్ప స్వామి కొండ దిగి వస్తాడని భక్తులు నమ్ముతారు. అందుకే ప్రతి గ్రామం నుండి పండుగ రోజు ప్రభ కట్టుకొని కొండకు వస్తారు. ప్రభ 60, 70 అడుగుల ఎత్తు ఉంటుంది. ఒక్కొ ప్రభ నిర్మించడానికి ముప్పై నలభై లక్షల రూపాయల ఖర్చవుతుంది. తమ గ్రామం సుభిక్షంగా ఉండటానికి పాడిపంటలు సమృద్ధిగా ఉండి పశు పక్ష్యాదులతో గ్రామాలు తులతూగాలని కోరుకుంటూ ఈ ప్రభలు నిర్మిస్తారు. చిన్న పిల్లలు, ఆడవాళ్ళు, పెద్దలు అందరూ పండుగ రోజు ఈ ప్రభను కొండకు చేర్చడానికి నడుం కడతారు. హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నా, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నా కోటప్ప కొండకు రావడం ఆనవాయితీ. కోటప్పకొండ చుట్టు పక్కల గ్రామాలైన కావూరు, ఐసాయపాలెం, మద్దిరాల, యడవల్లి, అప్పాపురం, గోవిందాపురం, కోమటినేని వారి పాలెం, కమ్మవారి పాలెం ఇలా అనేక గ్రామాల నుండి ఈ ప్రభలు వస్తుంటాయి. మహా శివరాత్రి సందర్భంగా రాత్రి జాగారానికి ఈ ప్రభలే ప్రత్యేక ఆకర్షణ%ౌ% సంక్రాంతికి ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ తమవాళ్లు వచ్చినా రాకపోయినా కోటప్ప కొండ తిరునాళ్ళకు మాత్రం తప్పకుండా వస్తారని మహిళలు చెబుతున్నారు. ప్రభలు అంగరంగ వైభవంగా కొండకు బయలు దేరాయి. .. అంటూ భక్తులు ఉత్సాహంగా కొండకు తరలి వస్తున్నారు.


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు
జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు
సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు,
ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి
ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు.
సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును.
మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | వి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | వి.లూథర్ నరసరావుపేట రిపోర్టర్ సెల్ : 7799382078 |
| జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | బి.గురవయ్య వినుకొండ క్రైం రిపోర్టర్ సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ రెంటచింతల రిపోర్టర్ సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | రమేష్ క్రోసూరు రిపోర్టర్ సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు. |